RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ సోమవారం 01.06.2026 సంపుటి : 03 సంచిక : 173 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Monday 01.06.2026 Volume: 03 Issue 173 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక






## మళ్లీ బెంగళూరుకే ఐపీఎల్ కిరీటం

### ఫైనల్లో గుజరాత్‌పై ఘన విజయం

### సత్తా చాటిన బౌలర్లు,కింగ్ కోహ్లీ

6

## మార్గదర్శకాలు రాకముందే.... 'చేయూత'లో చేతివాటం

- పెన్షన్‌ల మంజూరులో దళారుల దందా
- దరఖాస్తుతో పాటు డబ్బులు డిమాండ్
- కొంతమంది కార్పొరేటర్ల అవినీతి వ్యాపారం
- కొత్త పెన్షన్ రావాలంటే ఖర్చులకని వసూళ్లు



3




ముఖం బాగోలేక అద్దం పగులగొట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ తీసుకొచ్చిన అప్పులతో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశారో వివరించారు. అలాగే రేవంత్ రెడ్డి అప్పులు తెచ్చి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.కేసీఆర్ అప్పులతో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టాడని కేటీఆర్ తెలిపారు.

### పాక్ కుట్ర..

## ఉగ్రవాదులకు సాయంగా భారత్‌లోకి టెలికం సిగ్నల్స్

**ఢిల్లీ:** భారత్‌లోకి ఉగ్రవాదుల చొరబాట్లను ప్రేరేపించే పాక్ వారికి సాయంగా అక్రమ టెలికం సిగ్నల్స్‌ను ప్రసారం చేస్తోంది. భారత నిఘా వర్గాలకు చిక్కకుండా సమాచార మార్పిడిలో సాయపడేందుకు ఈ సిగ్నల్స్‌ను భారత్‌లోకి ప్రసారం చేస్తోందని అధికారులు జాతీయ మీడియాకు తెలిపారు. ఇవి జమ్మూ వరకూ చొచ్చుకొస్తున్నట్టు చెప్పారు. ఈ దిశగా నియంత్రణ రేఖకు అత్యంత సమీపంలో వ్యూహాత్మక ప్రాంతాల్లో పాక్ సెల్ టవర్స్‌ను ఏర్పాటు చేసుకుంది. వీటి ద్వారా ప్రసారమయ్యే సిగ్నల్స్ జమ్మూలోని జైళ్ల వరకూ చేరుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కశ్మీర్‌లోని పర్వత ప్రాంతాలు ఈ సిగ్నల్స్‌ను అడ్డుకుంటున్నప్పటికీ జమ్మూ మైదాన ప్రాంతాల మీదుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఈ సిగ్నల్స్ భారత్‌లోకి చొచ్చుకొస్తున్నాయి. ఈ టవర్స్‌లో ప్రామాణిక జీఎస్ఎమ్ టెక్నాలజీకి బదులు సీడీఎమ్ఏ సాంకేతికతను వాడారని భారత అధికారులు చెప్పారు. స్మార్ట్ ఫోన్స్, రేడియో సెట్స్ అనుసంధానించి ఎన్‌క్రిప్టెడ్ విధానంలో సమాచారం పంపించే వైఎస్ఎమ్ఎస్ సర్వీసుకు (చైనా తయారీ వ్యవస్థ) అనువుగా ఈ టవర్స్‌ను పాక్ ఏర్పాటు చేసిందని చెబుతున్నారు. ఫలితంగా భారతీయ సిగ్నల్స్, సిమ్ కార్డుల అవసరం లేకుండానే పాక్ హ్యాండ్లర్లు భారత్‌లోని ఉగ్రవాదులతో సంప్రదింపులు జరుపుతారని చెబుతున్నారు. అంతర్జాతీయ టెలికం నిబంధనల ప్రకారం, ఒక దేశానికి చెందిన సెల్యులర్ సిగ్నల్స్ సరిహద్దు



దాటి 500 మీటర్లకు మించి పొరుగు దేశంలోకి వెళ్లకూడదు. అయితే, భారత్‌లోని కథువా, రాజౌరీ, పూంఛ్ సరి హద్దు జిల్లాలతో పాటు జమ్మూ నగరానికి ఉత్తరాన 15 కిలోమీటర్ల దూరంలోని కోట్‌బాల్వాల్ జైలు వరకూ పాక్ సిగ్నల్స్ ఆనవాళ్లను గుర్తించామని అధికారులు చెప్పారు. అక్రమ సిగ్నల్స్‌ను అడ్డుకునేందుకు జైళ్ల వద్ద ఉన్న కొన్ని జామర్లు ఈ

**భారత్‌లోకి ఉగ్రవాదుల చొరబాట్లను ప్రేరేపించే పాక్ వారికి సాయంగా అక్రమ టెలికం సిగ్నల్స్‌ను ప్రసారం చేస్తోంది. భారత నిఘా వర్గా లకు చిక్కకుండా సమాచార మార్పి డిలో సాయపడేందుకు ఈ సిగ్నల్స్‌ను భారత్‌లోకి ప్రసారం చేస్తోందని అధికారులు జాతీయ మీడియాకు తెలిపారు.**

సిగ్నల్స్‌ను అడ్డుకోలేకపోతున్నాయని అధికారులు తెలిపారు. వీటిని అడ్డుకునే కొత్త తరం జామర్ల అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే, 2019-20 పాక్ చేసిన ఇలాంటి ప్రయత్నాలను భారత్ దీటుగా ఎదుర్కొందని చెప్పారు. ప్రస్తుతం పాక్ ప్రయత్నాలకు అదే గతి తప్పదని చెప్పారు.

## వేగంగా దూసుకెళ్లి కంటెయినర్ లారీని ఢీకొన్న ఆటో

### ఆరుగురు కూలీలు దుర్మరణం

కర్ణాటక సరిహద్దుల్లో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాగేపల్లి సమీపంలో వేగంగా వెళ్తున్న ఓ ఆటో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో మరికొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పాట్‌కు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు



నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసులు బాగేపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు, గాయపడిన వారి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ప్రమాదంతో బాగేపల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

# నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కేసులో కీలక నిందితుడి అరెస్ట్

### కీలక పత్రాలు, ఇతర ఆధారాల స్వాధీనం, వివరాలు వెల్లడించిన డీసీపీ సిహెచ్ శ్రీనివాస్




జనోదయ : శేరిలింగంపల్లి

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల (ఫేక్ గవర్నమెంట్ ఆర్డర్స్– జిఓలు కేసులో సైబరాబాద్ పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు, నేరానికి సంబంధించిన కీలక పత్రాలు, డాక్యుమెంట్లు, ఇతర భౌతిక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధారాల ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులను సృష్టించడం, వినియోగించడం వెనుక ఉన్న పూర్తి కుట్ర కోణాన్ని ఛేదించేందుకు పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) సిహెచ్ శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. నిందితుడి అరెస్ట్, స్వాధీనం చేసుకున్న పత్రాలు, కేసు దర్యాప్తు పురోగతి, తదుపరి చర్యలపై ఆయన సమగ్రంగా వివరించారు. నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ప్రజలను, ప్రభుత్వ వ్యవస్థలను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ & డ్రైవ్

### 293 మందిపై కేసులు



జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ADCP ట్రాఫిక్ ×, జి హన్మంతరావుతెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 293 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.241 ద్విచక్ర వాహనదారులు,11 ఆటోలు,39 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---244 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,23 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (25.05.2026--30.05.2026) లో173 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.04 మందికి జరిమానా, జైలు శిక్ష,05 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,164 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# పోలీస్ శాఖకు జీవితం అంకితం



### సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించిన అధికారులను సన్మానించిన సీపీ

### సేవలను కొనియాడిన ఉన్నతాధికారులు

### కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ వీడ్కోలు

జనోదయ : వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఆదివారం కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ రిటైర్డ్ అధికారులను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించారు. పోలీస్ శాఖకు వారు అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. “శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రజా సేవలో రిటైర్డ్ అధికారులు చూపిన అంకితభావం యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం. శాఖ కోసం తమ జీవితాన్ని ధారపోసిన వారి సేవలు మరువలేనివి” అని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రిటైర్డ్ అధికారులు తమ సర్వీస్‌లోని అనుభవాలను, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమంలో తోటి అధికారులు, సిబ్బంది పాల్గొని వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. పదవీ విరమణ చేసిన అధికారులకు భవిష్యత్తులో అంతా శుభం జరగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిషనరేట్ అధికారులు ఆకాంక్షించారు.

# జూన్‌ను యోగ మాసంగా జరుపుకుందాం



### ప్రతి రోజు ఉచిత యోగా తరగతులకు జంగ గోపాల్ రెడ్డి పిలుపు

జనోదయ : హన్మకొండ

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఉత్తమ మార్గమని, జూన్ నెలను ప్రతి ఒక్కరూ “యోగ మాసం”గా భావించి యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని యోగా గురువు జంగ గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్, నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 5.00 గంటల నుంచి 6.30 గంటల వరకు ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యోగా సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడటంతో పాటు మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ఆనందమయ జీవితానికి యోగా ఒక గొప్ప సాధనమని తెలిపారు. గత దశాబ్ద కాలంగా నిరంతరంగా ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు జంగ గోపాల్ రెడ్డి వెల్లడించారు. యోగా ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చవచ్చని అన్నారు. ఈ ఉచిత యోగా కార్యక్రమాన్ని విశ్రాంత అధ్యాపకులు, సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగ గోపాల్ రెడ్డి, సి.ఎ. రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. “ప్రతి రోజు యోగ -- జీవితాంతం ఆరోగ్యం”

# గురువుల ఆశీస్సులతో ఉన్నత శిఖరాలకు



### సెయింట్ జాన్స్ 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జనోదయ : గీసుగొండ

ఊకల్ హవేలీలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాల 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. తాము నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండటానికి గురువుల బోధన, మార్గదర్శకత్వమే కారణమని పేర్కొంటూ ఉపాధ్యాయులు పడిదిల రాజయ్య, కె. యాదగిరి, రోస్ మేరీ, బెజ్జంకి భిక్షపతి, టి. నరేందర్, సూర్యచంద్ర తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, పీఈటీ మేకల నరేష్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నల్ల రఘువరన్, ఏఐజీ ఆసుపత్రి మేనేజర్ ఎం. రాంరెడ్డి, రవళి, జాన్సీతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. గురు–శిష్య బంధాన్ని గుర్తుచేసుకుంటూ కార్యక్రమం ఆత్మీయంగా సాగింది.

# పొగాకుకు చెక్.. 200 మందికి వైద్య పరీక్షలు



## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఉచిత దంత, క్యాన్సర్ శిబిరం

జనోదయ : హన్మకొండ

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఉచిత దంత, క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్, రేనోవా బన్ను హాస్పిటల్స్ వైద్యుల సహకారంతో జరిగిన శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. రహీం పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి యోగా ఉత్తమ మార్గం



## జంగా గోపాల్ రెడ్డి

జనోదయ : హనుమకొండ

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఉత్తమ మార్గమని, జూన్ నెలను ప్రతి ఒక్కరూ "యోగా మాసం"గా భావించి యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని సీనియర్ యోగా నిర్వాహకులు జంగా గోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. యోగా సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడటంతో పాటు మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ఆనందమయ జీవితానికి యోగా ఒక గొప్ప సాధనమని తెలిపారు. గత దశాబ్ద కాలంగా నిరంతరంగా ఉచిత యోగా తరగతులు నిర్వహిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఉచిత యోగా కార్యక్రమాన్ని సి.ఎ. రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.






# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్

## ఆర్ట్స్ కాలేజ్ వద్ద శాలువాతో సన్మానం
## కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై చర్చ
## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయుబ్‌తో మంత్రిని కలిసిన చిలువేరు శ్రీనివాస్



జనోదయ : వరంగల్

ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా చిలువేరు శ్రీనివాస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల అమలు, బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం వంటి అంశాలపై వివరించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న క్రమంలో దళిత సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలను ప్రతి గడపకు చేర్చేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారాన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు" అని చిలువేరు శ్రీనివాస్ మంత్రి కి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయుబ్, కరాటే ప్రభాకర్, తోట హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు. చిలువేరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రి కి ఆత్మీయ స్వాగతం పలికారు.

# నారాయణపూర్ ఘటనతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు సంబంధం లేదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్



జనదయ : గంగాధర

గంగాధర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ విమర్శ గంగాధర మండలంలోని నారాయణపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ఘటనలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ స్పష్టం చేశారు. ఆదివారం గంగాధర ప్రజా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ వాడుకుంటున్నారని ఆరోపించారు. రైతుల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై బురదజల్లడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.నారాయణపూర్‌లో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను రెచ్చగొట్టి, అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న మహిళపై దుర్భాషలాడినందుకే కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. చట్టం తన పని తాను చేసుకుపోయిందని, దీనికి రాజకీయ రంగు పూయడం సరికాదన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో రైతులను ఇబ్బందులకు గురిచేసిన విషయాలను ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. సొంత పార్టీ కార్యకర్తలపైనే కేసులు నమోదు చేయించి, పోలీసులతో కొట్టించిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌దేనని విమర్శించారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గంగాధర మండలంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, రైతుల సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయనపై ఆధారరహిత ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించబోరని హెచ్చరించారు.ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, సర్పంచులు వేముల భాస్కర్, లింగాల లింగయ్య, రెండ్ల శ్రీనివాస్, బాసవేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పడాల రాజన్న, దీకొండ మధు, గుండవేని తిరుపతి, ఆరే రాజశేఖర్, కొల్లిపాక మల్లేశం, ఉపసర్పంచ్ ప్రేమ్ కుమార్, గంగాధర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయికతో సందడిగా సెయింట్ జాన్స్ పాఠశాల

## 2010 బ్యాచ్ సమ్మేళనం
## గురువులకు ఘన సన్మానం



జనోదయ : గీసుగొండ

ఊకల్ హవేలీలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో 2010 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. తమకు ఉన్నత స్థాయికి చేరుకోవడంలో ఉపాధ్యాయుల బోధన కీలక పాత్ర పోషించిందని పేర్కొంటూ గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సిల్వియా, ప్రిన్సిపాల్ సిస్టర్ సౌజన్యతో పాటు ఉపాధ్యాయులు పడిదెల రాజయ్య, కె. యాదగిరి, రోజామేరి, బెజ్జంకి భిక్షపతి, టీ. నరేందర్, సూర్యచంద్ర పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు మేకల నరేష్, నల్ల రఘువరన్, ఎం. రాంరెడ్డి, రవళి, జాన్సీ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పేదల సొంతింటి కలలను
# నెరవేరుస్తున్న ప్రభుత్వం

## దేశ చరిత్రలోనే అతిపెద్ద గృహ విప్లవం
## ఇందిరమ్మ ఇళ్లతో
## దేశానికి తెలంగాణ మార్గదర్శకం
## 13 నెలల్లో లక్ష ఇళ్లు పూర్తి
## మరో 2 నెలల్లో మరో 2 లక్షలు పూర్తి చేస్తాం
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జనోదయ : హైదరాబాద్

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల సొంతింటి కలలను నెరవేర్చడానికి.. ఉచితంగా 5 లక్షల రూపాయిలతో భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాకుండా పేద కుటుంబాల జీవితాలను మార్చేస్తున్న సామాజిక ఉద్యమంగా మారిందని అన్నారు.సీఎం ఆలోచనలు, సలహాలు సూచనల మేరకు భారీ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టి తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేశామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లా కరమెర మండలం కొరారి గ్రామంలో సీఎం చేతుల మీదుగా రెండవ విడతకు శ్రీకారం చుట్టబోతున్నామని ప్రకటించారు. అలాగే కొత్తగూడలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొంటారనీ, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్ల మంజూరుతో రెండు విడతల్లో కలిపి ఒక్కో నియోజకవర్గానికి 5,500 నుంచి 6,500 ఇళ్లను మంజూరు చేసినట్లు అవుతుందన్నారు. ఐటిడిఎ ప్రాంతాల్లోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 1500 వరకు మంజూరు చేశామని తెలిపారు. తాము ఆశించిన స్థాయిలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు.13 నెలలలో లక్ష ఇండ్లు పూర్తి చేశాం..గత ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో సీఎం నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారని, ఈ 13 నెలల్లో లక్ష ఇళ్లను పూర్తి చేసుకొని మరో ఒకటి రెండు నెలల్లో మరో రెండు లక్షల ఇళ్లు పూర్తి కాబోతున్నాయని తెలిపారు.



ఇది ఏ రకంగా చూసినా దేశానికే ఆ దర్పవంతంగా ఒక రోల్ మోడ లగా నిలుస్తుందని అన్నారు. ఈ ఏడాది 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లకు రాష్టం లోని ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు మొత్తం 3.50 లక్షల ఇళ్ల మంజూరుకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిం దన్నారు.ఒక ప్రణాళికా బద్ధంగా మొదటి విడతలో ఎదురైన మంచి చెడులను పరిగణనలో తీసుకొని మరింత పటిష్టంగా రెండోవిడత కార్యక్రమాన్ని అమలు చేయాలని ఇప్పటికే అధి కారులను ఆదేశించడం జరిగిందన్నారు. పేదవాడికి ఇల్లు ప్ర భుత్వ బాధ్యత..దేశంలోని చాలా రాష్ట్రాలు కేంద్ర ప్రభు త్వం ఇచ్చే పరిమిత నిధులతోనే గృహ నిర్మాణాలను కొనసాగి స్తు న్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం పేదవాడి ఇల్లు -- ప్రభుత్వ బాధ్యత అనే లక్ష్యంతో స్వంత నిధులతో ముం దుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కేంద్రం కేవలం రూ .72 వేలే, పట్టణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు మాత్రమే ఇ స్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారునికి రూ.5 ల క్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.స్వర్గీయ వై ఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి 2013 వరకు అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు మంజూరై, ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయ డానికి, 2023 లో గృహ లక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరై ఇప్పటికీ పూర్తి చేసుకోలేకపోయిన వారికి రెండవ విడతలో ఆ ఇంటి నిర్మాణం పూర్తి అవడానికి అవసరమయ్యే ఆర్థికసాయాన్ని అందిస్తామన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ఇందిరమ్మ పథకంలో 20వేల రూపాయిల వరకు ఆర్థికసాయం పొందినవారికి కూడా ఈ విడతలో ఇండ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## బూరుగుపల్లిలో నేనున్నానంటూ భరోసా ఇచ్చిన సామాజిక వేత్త తూడి లచ్చన్న



**జనోదయ: గంగాధర:** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కే.శే. మెట్టుపల్లి కిషోర్ గారు 5 రోజుల క్రితం అనారోగ్యంతో అకా ల మరణం చెందారు.జనోదయ గంగాధర ఈ విషాద వార్త ను స్థానిక తూడి లచ్చన్న యువసేన నాయకులు గడ్డం స్వా మి వెంటనే సామాజిక వేత్త శ్రీ తూడి లచ్చన్న కి తెలియజే యడంతో ఆయన చలించిపోయారు.ఈరోజు స్వయంగా బూ రుగుపల్లి గ్రామం లోని మృతుని ఇంటికి వెళ్లి, వారి భార్య రోజా, కుమారుడు పారుత్, తల్లిదండ్రులు మెట్టుపల్లి బీమయ్య - లక్ష్మిలను పరామర్శించి, తన ప్రగాఢ సాను భూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూ రూ 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.బూరుగుపల్లి తూడి లచ్చన్న యువసేన నాయకులు గడ్డం స్వామి, గడ్డం కొండయ్య, దూలం తిరుపతి, వీఎ హైమద్, తడగొండ విన య్, కటుకూరి అజయ్, జోగుల అజయ్, సుంకే రామస్వా మి, సుంకే కైలాష్, మెట్టుపల్లి శ్రీధర్, వీఎ సోను సాత్రాజు లక్ష్మణ్ పైండ్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుమరంభీం జిల్లాకు సీఎం

### కొత్తగూడలో 25 ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం
### రెండో విడత ఇందిరమ్మ ఇళ్లూ మంజూరు



**ఆసిఫాబాద్ మే 31 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు సోమవారం కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జిల్లాలో సుమారు రూ.112.14 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. కెరిమరి మండలం కొరారి పంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించనున్నారు. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు. అదే వేదిక నుంచి రాష్ట్రంలో రెండో విడత కింద 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు. చింతల మానేపల్లి మండలంలోని కౌటాలలో రూ.56.55 కోట్లతో ఏర్పాటు చేయనున్న 132/33 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, గుడ్లబోరి, కాపువాడ, చింతకుంట, అంకుషాపూర్ ప్రాంతాల్లో నిర్మించే 33/11 కేవీ సబ్‌స్టేషన్ల పనులకూ సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. వీటితో పాటు రెబ్బెన మండలం నాంబాల్‌లో రూ.6 కోట్లతో ఏర్పాటు చేయబోయే సౌర విద్యుత్తు ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రూ.15 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది అభివృద్ధి పనులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో రూ.18.70 కోట్లతో చేపట్టనున్న 8 అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేయనున్నారు. సభ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు నివాసానికి చేరుకొని, అక్కడి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరతారు. సభకు లక్ష మందిని తరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కళకళలాడిన కాళేశ్వరం

### ఘనంగా సరస్వతి అంత్యపుష్కరాలు.. భారీగా తరలివచ్చిన భక్తులు
### నేటితో ముగియనున్న పుష్కరాలు



**భూపాలపల్లి, మే 31 :** త్రివేణి సంగమ క్షేత్రం.. భక్తజన సంద్రమైంది. పుష్కరాల్లో భాగంగా 11వ రోజు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ, ఏపీలతోపాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా వచ్చి పుష్కరస్నానం ఆచరించి పునీతులయ్యారు. ఆధ్యాత్మిక వేత్త, కొల్చారం పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి హాజరై పుష్కర స్నానం ఆచరించి సరస్వతి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండి తులు మహారుద్ర హోమం నిర్వహించారు. జెన్‌కో సీఎండీ కృష్ణభాస్కర్ పుష్కర స్నానం అనంతరం ఆలయంలో పూజలు చేశారు. పదో రోజు వరకు 5వేల నుంచి 30వేల వరకు వచ్చిన భక్తులు ఆదివారం ఒక్కసారిగా లక్షకు పెరగడంతో కాళేశ్వరం కళకళలాడింది. కాగా, సరస్వతీ అంత్య పుష్కరాలు సోమ వారంతో ముగియనున్నాయి. ఈ నేప థ్యంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఆదివారం కాళేశ్వరం చేరుకున్నారు. అధికారులు, వేద పండితులతో సమావేశమై ముగింపు కార్యక్రమాల ఏర్పాట్లను సమీక్షించారు.



# విజయవాడలో 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్..

## ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్..!

**అమరావతి, మే 31, :** గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం పెద్ది ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు విజయవాడ వేదిక కానుంది. ఈ చిత్రం విడుదలకు ముందు భారీ స్థాయిలో అభిమానులను ఆకట్టుకునేలా ఈ వేడుకను నిర్వహించేందుకు చిత్రబృందం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ వేడుకలో హీరో రామ్ చరణ్‌తో పాటు చిత్రబృందం మొత్తం పాల్గొననుంది. హీరోయిన్ జాన్వీ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ సందడి చేయనుండటంతో అభిమానుల్లో ఉత్సాహం మరింత పెరిగింది. ఇప్పటికే విజయవాడ నగరంలో మెగా అభిమానుల సందడి కనిపిస్తోంది. ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేలా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అభిమానుల కోసం ప్రత్యేక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కూడా చేపడుతున్నారు. భారీ అంచనాల మధ్య తెరకెక్కిన 'పెద్ది' సినిమా జూన్ 4వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్‌కు ముందు నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ సినిమా ప్రమోషన్లలో కీలక ఘట్టంగా మారనుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హాజరుకానుండటంతో పాటు పవన్ కల్యాణ్ కూడా పాల్గొనే అవకాశం ఉండటంతో ఈ కార్యక్రమంపై సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



## సీఎం రేవంత్ చిల్లర మనిషి

**మాటలకు విశ్వసనీయత ఉందా?**
**పూటకో జెండా పట్టే రేవంత్ రెడ్డికి తన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా?**
**నా పుట్టుక బీఆర్ఎస్.. చివరి వరకు నేను ఇదే పార్టీలో ఉంటా**
**పార్టీలు మారే గుణం నీది.. చిల్లర మాటలు మానుకో**
**సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు హితవు**

**సిద్ధిపేట, మే 31:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మనిషి అని అభివర్ణించారు. నాలుగు పార్టీలు మారినోడు.. దేవుళ్లపై ఓట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు క్రెడిబిలిటీ ఉందా? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. పూటకో జెండా పట్టే రేవంత్ రెడ్డికి తన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? అని హరీష్ రావు ప్రశ్నించారు. నా పుట్టుక బీఆర్ఎస్.. చివరి వరకు నేను ఇదే పార్టీలో ఉంటానని ఆయన కుండబద్దలు కొట్టారు. పార్టీలు మారే గుణం నీది.. చిల్లర మాటలు మానుకో అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు హితవు పలికారు.ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత విద్యుత్ కోసం ఆర్పీడీసీఎల్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పారన్నారు. వాస్తవం వేరు.. సీఎం మాట్లాడేది వేరంటూ ఆయన మండిపడ్డారు. అర్పిడీసీఎల్‌తో 24 గంటల ఉచిత విద్యుత్ రాదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పాలిట, మిషన్ భగీరథ, డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌లకు అర్పిడీసీఎల్ శాపమని పేర్కొన్నారు. రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే చాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని.. శనివారం ఎమ్మెల్సీ కోదండ రెడ్డి అధికారికంగా ఇదే విషయం చెప్పారని గుర్తు చేశారు. తాము ఏది మాట్లాడినా ఆధారాలతో మాట్లాడతామని పేర్కొన్నారు.దమ్ముంటే 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తేనే ఓటు అడుగుతామని చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ విసిరారు. ఏ ఊరికైన వెళ్లదాం.. 13 గంటల కరెంట కూడా రావడం లేదన్నారు. 24 గంటల కరెంట్‌కు సీఎం రేవంత్ రెడ్డి మంగళం పాడుతున్నారని మండిపడ్డారు. మీ బడే బాయి చెప్పింది చేస్తున్నట్లు ఉంది.. గుజరాత్‌లో 8 గంటల కరెంట్ మాత్రమే ఇస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. జీవో నం 8 ప్రకారం అర్పిడీసీఎల్‌కు రెన్యువబుల్ ఎనర్జీ మాత్రమే ఇస్తామంటున్నారన్నారు.రెన్యువబుల్ కరెంట్ అంటే సోలార్ పవర్.. ఇది ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే వస్తుందన్నారు. థర్మల్ పవర్ మాత్రమే కంపెనీలకు పైసలకు ఇస్తారట అంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. కానీ సోలార్ ఎనర్జీ మాత్రం రైతులకు ఇస్తారట.. అన్ని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను అర్పిడీసీఎల్ కింద వేస్తామన్నారు. థర్మల్ పవర్ లేకుండా రాత్రుళ్లు కరెంట్ ఎట్లా ఇస్తారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు.హైదరాబాద్‌కు మంచి నీళ్లు రావాలంటే ఎల్లంపల్లి, కృష్ణ, సింగూర్ నుంచి రావాల్సి ఉందని హరీష్ రావు పేర్కొన్నారు. అర్పిడీసీఎల్ పవర్ 7, 8 గంటలు ఇస్తే తాగు నీళ్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అర్పిడీసీఎల్‌తో రైతులను 24 గంటల కరెంటుకు దూరం చేస్తున్నడంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మూడు డిస్కంలతో అనేక సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులతోపాటు ప్రజల మీద భారం పెరుగుతుందన్నారు. టీజీఆర్పీడీసీఎల్ అనేది తుగ్లక్ చర్య అని చెప్పారు. ప్రైవేటైజేషన్ చేయడానికే ఇదంతా కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే దీనిపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ముంబయి, బెంగుళూరు నగరాలు ప్రైవేటైజేషన్ అయిపోయాయన్నారు. దీన్ని వెంటనే విరమించుకోవాలని రేవంత్ సర్కారుకు హరీశ్ రావు సూచించారు. బిఆర్ఎస్ హయంలోనే డిస్కంలకు అప్పులు అయ్యాయని అనడానికి సిగ్గు ఉండాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. బిఆర్ఎస్ హయాంలో ఏట రూ. రెండు వేల కోట్లు అప్పు అయితే కాంగ్రెస్ హయంలో ఏట రూ.10 వేల కోట్లు అప్పు చేసిందని వివరించారు. ఈ రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ డిస్కంలు చేసిన అప్పు రూ. 25,284 కోట్లుగా ఉందని గణాంకాలతో సహా ఆయన వివరించారు. అర్పిడీసీఎల్.. రైతాంగానికి ఉరి తాడుగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దతి మార్చుకోకుంటే భారీ ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు.




**ముఖం బాగోలేక అద్దం పగులగొట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ తీసుకొచ్చిన అప్పులతో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశారో వివరించారు. అలాగే రేవంత్ రెడ్డి అప్పులు తెచ్చి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.కేసీఆర్ అప్పులతో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టాడని కేటీఆర్ తెలిపారు.**

**హైదరాబాద్ :** ముఖం బాగోలేక అద్దం పగులగొట్టుకున్నట్లుగా రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కేసీఆర్ తీసుకొచ్చిన అప్పులతో రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేశారో వివరించారు. అలాగే రేవంత్ రెడ్డి అప్పులు తెచ్చి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.కేసీఆర్ అప్పులతో లక్ష డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టాడని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు రూపంలో రూ.73 వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాడని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ రూపంలో రెండుసార్లు రూ.30వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాడని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి విద్యుత్ వ్యవస్థను చక్కగా చేసిండని అన్నారు. ఇంటింటికీ నల్లా పెట్టిండు.. ఇంటింటికి 20వేల నీళ్లు ఇచ్చిండని తెలిపారు. జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ కట్టించాడని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు డాక్టర్లు అయ్యే అవకాశం కల్పించాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 45 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిండని చెప్పారు. అత్యధిక ధాన్యం పండించి దేశానికే బువ్వపెట్టే స్థాయికి తెచ్చాడని తెలిపారు. 45 వేల చెరువులను మిషన్ కాకతీయ కింద బాగు చేసిండని అన్నారు. 15 లక్షల మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ కింద కట్నమిచ్చిండని చెప్పారు. 15లక్షల మంది మహిళలకు కేసీఆర్ కిట్లు ఇచ్చిండని అన్నారు. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలు చేసిండని తెలిపారు.మరి రెండున్నరేళ్లలో 4 లక్షల కోట్ల అప్పు చేసి రేవంత్ రెడ్డి ఏం అభివృద్ధి చేసిండని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు రూ.2500 ఇచ్చిండా.. వృద్ధులకు రూ.4వేల పింఛన్ ఇచ్చిండా అని నిలదీశారు. ఆడబిడ్డలకు స్కూటీలు లేవు కానీ.. రాష్ట్రంలో లూటీ జరుగుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు 2లక్షల ఉద్యోగాలిస్తానని అన్నాడని.. ఇచ్చాడా అని ప్రశ్నించారు. ఢిల్లీకి పంపించేందుకు రేవంత్ రెడ్డి డబ్బులు బాగానే కూడబెడుతున్నాడని అన్నారు.రైతులకు యూరియా, కరెంట్ ఇచ్చే తెలివి లేదు.. కానీ రైతు డిస్కం పెడతాడట అని మండిపడ్డారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో.. రైతులపై రేవంత్ రెడ్డికి అంతే ప్రేమ ఉంటదని వ్యాఖ్యానించారు. రైతు డిస్కం పేరిట ఉచిత విద్యుత్ ఇస్తానంటే ఎవరు నమ్మరని అన్నారు. ఊళ్లలో కాంగ్రెస్‌ను నమ్మినందుకు గోసపడుతున్నారని తెలిపారు.

జనోదయ



# మళ్లీ బెంగళూరుకే ఐపీఎల్ కిరీటం

**ఫైనల్లో గుజరాత్‌పై ఘన విజయం సత్తా చాటిన బౌలర్లు,కింగ్ కోహ్లీ**



**అహ్మదాబాద్:** బెంగళూరు మరోసారి చాంపియన్ అయింది. టోర్నీ ఆరంభం నుంచే అదరగొడుతూ.. లీగ్ టాపర్‌గా నిలిచిన ఆ జట్టునే ఐపీఎల్ కిరీటం వరించింది. తమ మాదిరిగా రెండో ట్రోఫీ వేటలో ఉన్న మాజీ విజేత గుజరాత్ టైటాన్స్ దాని సొంతగడ్డపై చిత్తు చేసింది. ఆదివారం రాత్రి జరిగిన ఫైనల్ ఫైట్‌లో తమకు మద్దతుగా ఎరుపు వర్ణం జెండాలు, జెర్సీలతో నిండిన నరేంద్ర మోదీ స్టేడియంలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెప్పించిన బెంగళూరు 5 వికెట్ల తేడాతో గుజరాత్‌ను ఓడించి టైటిల్ నిలబెట్టుకుంది. తొలుత రసిఖ్ సలామ్ దార్ (3/27), భువనేశ్వర్ (2/29), హేజిల్‌వుడ్ (2/37) బుల్లెట్లలాంటి బంతులు వేయడంతో గుజరాత్ 20 ఓవర్లలో 155/8 స్కోరు మాత్రమే చేసింది. వాషింగ్టన్ సుందర్ (37 బంతుల్లో 5 ఫోర్లతో 50 నాటౌట్) ఫిఫ్టీతో పోరాడాడు. అనంతరం కింగ్ కోహ్లీ (42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 నాటౌట్) ముందుండి నడిపించడంతో చిన్న లక్ష్యాన్ని ఆర్సీబీ 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వెంకటేశ్ అయ్యర్ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32) రాణించాడు. కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

ఆతిథ్య గుజరాత్ బ్యాటింగ్‌కు గుండెకాయలాంటి ఓపెనర్లను ఆరంభంలోనే వెనక్కుపంపిన ఆర్సీబీ బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో సక్సెస్ అయ్యారు. టాస్ నెగ్గి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ పాటిదార్ నిర్ణయానికి పూర్తి న్యాయం చేశారు. రెడ్, బ్లాక్ సాయిల్‌తో కూడిన పిచ్‌ను అర్థం చేసుకొని సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేశారు. మూడో ఓవర్లో హేజిల్‌వుడ్ 141 కి.మీ వేగంతో సంధించిన షార్ట్ పిచ్ బాల్‌ను కెప్టెన్ గిల్ (10) పుల్ షాట్ ఆడబోయి పాటిదార్‌కు చిక్కగా.. తర్వాతి ఓవర్లోనే భువనేశ్వర్ బౌన్సర్‌ను వెంటాడిన సుదర్శన్ (12) కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్లు 26 పరుగులకే డగౌట్ చేరిన తర్వాత టైటాన్స్ పుంజుకోలేకపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన నిశాంత్ (20).. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు, రసిఖ్ బౌలింగ్‌లో ఓ బౌండరీతో పవర్ ప్లేను 45/2తో ముగించాడు. కానీ, ఫీల్డింగ్ మారిన తర్వాత స్పిన్నర్ కృనాల్, పేసర్లు రసిఖ్, డఫీ కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. వరుసగా ఆరు ఓవర్లలో ఒక్క బౌండరీ కూడా ఇవ్వలేదు. రసిఖ్ వేసిన ఎనిమిదో ఓవర్లో భారీ షాట్‌కు ట్రై చేసిన నిశాంత్.. లైన్ వద్ద పడిక్కల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు.

ఈ దశలో సుందర్ ఇన్నింగ్స్‌ను సరిచేసే బాధ్యత తీసుకోగా.. బంతితో పరుగు కూడా చేయలేకపోతున్న బట్లర్ (19)ను కృనాల్ స్టంపౌట్ చేయడంతో గుజరాత్ 73/4తో మరింత డీలా పడింది. కొత్తగా క్రీజులోకి వచ్చిన అర్షద్ ఖాన్ (15) రెండు సిక్సర్లు, సుందర్ రెండు ఫోర్లు కొట్టి ఇన్నింగ్స్‌కు చలనం తెచ్చే ప్రయత్నం చేశారు. కానీ, ఆర్సీబీ బౌలర్లు అస్సలు తగ్గలేదు. 15వ ఓవర్లో రసిఖ్ పట్టిన క్యాచ్‌తో అర్షద్‌ను హేజిల్‌వుడ్ ఔట్ చేయగా.. హిట్టర్ తెవాటియా (7) నిరాశపరిచాడు. అయితే, చివర్లో సుందర్ విలువైన రన్స్ అందించాడు. హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో అతను రెండు ఫోర్లు, హోల్డర్ (7) ఓ బౌండరీ రాబట్టడంతో 16 పరుగులు వచ్చాయి. చివరి ఓవర్లో సిక్స్ కొట్టిన రషీద్ ఖాన్ (7) వెంటనే ఔటైనా ఆఖరి బాల్‌కు సింగిల్ తీసిన సుందర్ ఫిఫ్టీ పూర్తి చేసుకొని జట్టుకు గౌరవప్రద స్కోరు అందించాడు.

బౌలర్లు ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు కట్టడి చేసిన పిచ్‌పై కింగ్ కోహ్లీ బ్యాట్‌తో చెలరేగడంతో ఛేదనలోనూ ఆర్సీబీ హవానే నడిచింది. ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన వెంకటేశ్ ఉన్నది కొద్దిసేపే అయినా ఫుల్ ఇంపాక్ట్ చూపెట్టాడు. తొలి ఓవర్లోనే కాలి కండరాలు పట్టేయడంతో కుంటుతూ కనిపించిన వెంకీ.. భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. రబాడ వేసిన రెండో ఓవర్లో మూడు ఫోర్లు, సిక్స్‌తో 18 రన్స్ పిండుకున్నాడు. మరో ఎండ్‌లో కోహ్లీ తన మార్కు స్టయిలిష్ షాట్లతో అలరించాడు. సిరాజ్ బౌలింగ్‌లో రెండు ఫోర్లు రాబట్టిన అతను రబాడ వేసిన నాలుగో ఓవర్లో 4, 4, 6,4తో స్టేడియాన్ని హోరెత్తించాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఓ సిక్స్ కొట్టిన వెంకీ ఇంకో షాట్‌కు ట్రై చేసి క్యాచ్ ఇవ్వడంతో తొలి వికెట్‌కు 62 రన్స్ భాగస్వామ్యం ముగిసింది.

వన్‌డౌన్‌లో వచ్చిన పడిక్కల్ (1)ను రబాడ వెంటనే ఔట్ చేసినా ఆరో ఓవర్ చివరి బాల్‌కు సిక్స్ కొట్టిన కోహ్లీ పవర్ ప్లేను 70/2తో ముగించాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (15) ఓ సిక్స్, ఫోర్‌తో దూకుడు చూపడంతో ఆర్సీబీ ఈజీగా గెలిచేలా కనిపించింది. కానీ, తొమ్మిదో ఓవర్లో బౌలింగ్‌కు దిగిన స్పిన్నర్ రషీద్ నాలుగు బంతుల తేడాలో పాటిదార్‌ను బౌల్డ్, కృనాల్ పాండ్యా (2)ను ఎల్బీ చేసి జీటీ శిబిరంలో ఆశలు రేపాడు. కానీ, అప్పటికే క్రీజులో కుదురుకున్న కోహ్లీ ప్రత్యర్థికి ఎలాంటి చాన్స్ ఇవ్వలేదు. 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్న విరాట్.. టిమ్ డేవిడ్ (24) తోడుగా లక్ష్యాన్ని కరిగించాడు. మూడు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టిన డేవిడ్ గెలుపు ముంగిట వెనుదిరిగినా.. జితేశ్ (11నాటౌట్) తోడుగా కోహ్లీ లాంఛనం పూర్తి చేశాడు. అర్షద్ బౌలింగ్‌లో వరుసగా ఫోర్, సిక్స్‌తో మ్యాచ్ ముగించడంతో ఆర్సీబీ సంబరాలు మొదలయ్యాయి.

3 ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచిన మూడో టీమ్ ఆర్సీబీ. గతంలో చెన్నై(2010, 11), ముంబై(2019, 20) ఈ ఘనత సాధించాయి.

3 ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి టైటిల్ గెలిచిన మూడో కెప్టెన్‌గా రజత్ పాటిదార్. ధోనీ(చెన్నై), రోహిత్‌శర్మ(ముంబై) ముందున్నారు.

2 ఐపీఎల్ ఫైనల్లో తక్కువ(25) బంతుల్లో అర్ధ సెంచరీ చేసిన రెండో బ్యాటర్ కోహ్లీ. రైనా, వార్నర్, వెంకటేశ్ అయ్యర్ (24 బంతుల్లో) ముందంజలో ఉన్నారు.

8 గత ఎనిమిది ఐపీఎల్ సీజన్లలో క్వాలిఫయర్‌-1లో గెలిచిన జట్టే టైటిల్‌ను ఖాతాలో వేసుకుంది.

1 ఒక సీజన్‌లో ఒకే టీమ్‌లో ఇద్దరు బ్యాటర్లు 700కు పైగా పరుగులు చేయడం ఇదే తొలిసారి. గుజరాత్ ఓపెనర్లు గిల్(732), సాయి సుదర్శన్(722) ఈ ఫీట్ సాధించారు.

ప్రైజ్‌మనీ

ఆర్సీబీ రూ.20

జీటీ రూ.12.5 కోట్లు

## బ్యాటింగ్, బౌలింగ్‌లో సమతూకం

ప్రత్యర్థులను బ్యాటింగ్‌తోనే పూర్తిగా అధిగమించేలా ఆర్సీబీ ఒక భయానక బ్యాటింగ్ విభాగాన్ని నిర్మించింది. హై-రిస్క్, హై-రివార్డ్ విధానాన్ని నమ్ముకుంటూ ప్రతి మ్యాచ్‌లోనూ 200కు పైగా పరుగులు సాధించేలా ప్రణాళికలు రచించింది. బ్యాటింగ్‌లో కోహ్లీతో పాటు టిమ్ డేవిడ్, జితేష్ శర్మ, కృనాల్ పాండ్యాతో కూడిన లైనప్ జట్టుకు భారీ స్కోర్లను అందించింది. దేశవాళీల్లో అదరగొట్టిన యువ స్టార్ దేవదత్ పడిక్కల్ సైతం తన ఫామ్‌ను ఇక్కడా కొనసాగించాడు. గాయాలు లేదా ఆటగాళ్ల లభ్యత లేకపోవడాన్ని తట్టుకునేలా జట్టు బ్యాకప్‌ను బలంగా ఉంచారు. భారీ ధర పెట్టి కొన్న వెంకటేష్ అయ్యర్‌కు, ఫిల్ సాల్ట్ గాయపడితే తప్ప తుది జట్టులో చోటు దక్కలేదంటే జట్టు సమతూకం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. చిన్నస్వామి స్టేడియం లాంటి హై-స్కోరింగ్ మైదానంలో ఆర్సీబీకి బౌలింగ్ ఎప్పుడూ ఒక బలహీనతగా ఉండేది. కానీ గత మెగా వేలంలోనే మేనేజ్‌మెంట్ తెలివిగా వ్యవహరించి పటిష్ఠమైన బౌలింగ్ విభాగాన్ని నిర్మించింది. భారత్ వెటరన్ పేసర్ భువనేశ్వర్ స్వింగ్, డెత్ ఓవర్ల నైపుణ్యంతో మెరిశాడు. అతనికి జోష్ హేజిల్‌వుడ్ ఖచ్చితత్వం తోడైంది. వీరితో పాటు జాకబ్ డఫీ, దేశవాళీ పేసర్ రసిఖ్ సలామ్ దార్ వైవిధ్యమైన బంతులతో రాణించారు. కృనాల్ పాండ్యా మిడిల్ ఓవర్లలో పరుగులను నియంత్రిస్తూ అత్యంత కీలకమైన డిఫెన్సివ్ బౌలర్‌గా మారగా, సుయాష్ స్పిన్ బలం కూడా తోడైంది. ఆండీ ఫ్లవర్ దూకుడు వ్యూహాలకు, మెంటార్, బ్యాటింగ్ కోచ్‌గా దినేశ్ కార్తీక్ తెరవెనుక చేసిన ప్రణాళికాబద్ధమైన కృషి తోడవడంతో జట్టులో గందరగోళం పోయి స్పష్టత వచ్చింది.